ముత్యాలమ్మ అమ్మవారికి బంగారు దండ సమర్పణ

విశాలాంధ్ర-చిల్లకూరు : తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారికి ఆదివారం, నెల్లూరు కు చెందిన డి. శ్రీనివాస్ అనే భక్తులు బంగారు దండ ఆభరణం కానుకగా సమర్పించడం జరిగింది అని ఆలయకార్యనిర్వహణాదికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. ఈ ఆభరణం 11 గ్రాముల 40 మిల్లీ గ్రాములు ఉందని , విలువ షుమారు 70 వేల రూపాయలు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దర్మకర్తల మండలి సభ్యులు బల్లవోలు చంద్రారెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో...

సూర్యునిపై అనంత తేజోమూర్తి ప్రకాశం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన ఆదివారం ఉదయం అనంత తేజోమూర్తిగా సూర్యప్రభ వాహనంపై గోవర్ధనగిరి దారుడి అలంకారంలో ప్రకాశించారు. ఉదయం 7.00 గంటల నుండి స్వామి వారు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయం ఇచ్చారు. సరిగ్గా 7.45 గంటల కు స్వామి వారిపై సూర్య కిరణాలు పడటంతో ఆలయ అర్చకులు హారతులు ఇవ్వగా భక్తుల గోవిందనామ స్మరణ చేశారు. వాహనసేవ ముందు అశ్వాలు, వృషభాలు ఠీవిగా నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ దేవ దేవుని సూర్య ప్రభ ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి సూర్యునిపై అధిరోహించిన శ్రీవారిని కీర్తించారు.

తుమ్మలగుంట బ్రహ్మోత్సవాలలో అన్న ప్రసాదాలు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి వాహన సేవల్లో పాల్గొనే భక్తులు అందరికీ నిరంతరం భోజనం, అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. ఆలయం వద్ద నిత్యాన్న ప్రసాదాలు పంపిణీ చేస్తుండగా వాహన సేవలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులు అందరికీ వివిధ రకాల వంటకాలతో తయారు చేసిన భోజనం, ఉదయం, రాత్రి వేళలో అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు నిత్య అన్న పంపిణీ కేంద్రాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించి తమ ఆత్మీయతను చాటుకుని ప్రసంశలు పొందుతున్నారు.

నిరంతర భోజన సదుపాయంపై ప్రసంశలు..

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులు అందరికీ నిరంతరం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం పట్ల భక్తుల నుంచి ప్రసంశలు వస్తున్నాయి. దైవ దర్శనం చేసుకుని ఆకలితో తిరిగి వెళ్లకుండా నిరంతరం భోజన సదుపాయం కల్పించడం ఆనందంగా ఉందంటూ పలువురు భక్తులు స్పష్టం చేస్తున్నారు.

చంద్రబాబు కోసం సెంట్రల్ జైలుకు పోస్ట్ కార్డులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా ఏర్పేడు మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జైలు నుండి తొందరగా విడుదల చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి పోస్టు కార్డులను నారా చంద్రబాబునాయుడు స్నేహ బ్లాక్ సెంట్రల్ జైల్ రాజమండ్రి అడ్రస్ కు పోస్ట్ బాక్స్ లో వేసి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డి గురువారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఎక్కడెక్కడ ఎండకడుతూ లక్షలాది మంది ప్రజలు చంద్రబాబు నాయుడు సభలకు హాజరుకవాడం చూసి ఓర్వలేక, ప్రజల మధ్య ఉన్న చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు, ప్రపంచంలోని గర్వించదగ్గ నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. చంద్రబాబును 16 రోజుల క్రితం నంద్యాలలో జనం మధ్య ఉన్న చంద్రబాబు నాయుడుని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో ఎఫ్ఐఆర్లో లేని పేరును చంద్రబాబు నాయుడుని ఇరికించి అరెస్టు చేసి జైలుకు పంపడం చాలా దారుణం, దుర్మార్గం అన్నారు. ఈరోజు జరుగుతున్నటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమెరికా వరకు చంద్రబాబు నాయుడు కోసం రోడ్డెక్కి యువత మేధావులు ప్రజలు ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్య అపహస్యం పాలైందని కాపాడాలని డిమాండ్ చేయడం మనమంతా చూస్తా ఉన్నామన్నారు. చంద్రబాబు నాయుడుకి ఏ విధంగా మద్దతు పలుకుతున్నారో దాన్ని చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని తెలిపారు. పోస్ట్ కార్డుల ద్వారా ఇప్పటికే 10 లక్షల మంది రాజమండ్రి సెంట్రల్ జైలుకు కార్డులు పంపడమే దీనికి నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు నిజాయితీపరుడని, నిర్దోషని గుర్తు చేస్తున్నామని, ఇప్పటికైనా ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగి విధ్వంసకర పరిపాలనకు అక్రమ అరెస్టులకు స్వస్తి పలికి చంద్రబాబునాయుడుని విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున, ప్రజల తరఫున డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించే దాంట్లో భాగంగా చంద్రబాబు నాయుడు ఐదేళ్ల ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పెట్టి సుమారు రెండు లక్షల 70 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి దేశ విదేశాలలో 75 వేల ఉద్యోగాలు వచ్చే విధంగా అణగారిన వర్గాలకు చెందిన బిడ్డలు లక్షల కోట్లు సంపాదించే విధంగా చేసిన ఘనత చంద్రబాబుకి దక్కిందని, దానికి నిదర్శనమే ఈరోజు ఐటి ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చి దేశ విదేశాలలో వైసీపీ ప్రభుత్వంను నిలదీయటం అన్నారు. ఈ దినం కార్ల ర్యాలీ ద్వారా ఐటి ఉద్యోగులు వేలాదిమంది హైదరాబాదు నుండి రాజమండ్రి వచ్చి బాబుకి సంఘీభావం తెలపడానికి బయలుదేరితే ఇరు రాష్ట్రాల చెక్ పోస్ట్ ల వద్ద వేలాది మంది పోలీసులతో అడ్డుకోవడం, దాని తీవ్రం ఖండిస్తూ మరి అదే విధంగా చంద్రబాబు నాయుడుకి ఏ విధంగా ఐటీ ఉద్యోగుల్లో సానుభూతి ఉందో, నీ ప్రభుత్వం మీద ఎంత కసిగా ఉన్నారో ఈ ఉదాహరణ చాలన్నారు. వైసిపి ప్రభుత్వం ఇకనైనా దుర్మార్గ ఆలోచనలకు స్వస్తి పలికి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందించే దాంట్లో ముందు ఉండి కక్ష సాధింపు చర్యలు విడనాడి అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేసి చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున, మేధావులు తరపున, ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని ఎడల భవిష్యత్తులో మీకు తగిన గుణపాఠం చెబుతారని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఏర్పేడు లోని ప్రముఖ వినాయక ఆలయం నందు చంద్రబాబునాయుడుకి అన్ని విధాల ఆరోగ్యం, న్యాయస్థానాల నుంచి నిర్దోషిగా కడిగిన ముత్యముల తీర్పుతో రాజమండ్రి జైలు నుంచి విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, చంద్రబాబుకి అన్ని విధాల శ్రేయస్సు కలగాలని టెంకాయలను కర్పూర హారతుల మధ్య కొట్టి, చంద్ర బాబు నాయుడు అత్యంత తొందరగా విడుదల చేయాలని వినాయక స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డివారి గురవారెడ్డితో పాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల యువత అధ్యక్షులు గుణ యాదవ్, నియోజకవర్గ టిఎన్‌టియుసి కార్యదర్శి ప్రభాకర్, పార్లమెంటు యూత్ అధికార ప్రతినిధి రాఘువులు యాదవ్, మండల పార్టీ నాయకులు సుబ్బరామిరెడ్డి, మునీంద్ర, గోల్డ్ మాన్ నాయుడు, మునేంద్ర యాదవ్, మనీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పునాదులకే పరిమితమైన కన్నవరం సచివాలయ భవన నిర్మాణం

నిర్మాణంలో మూడేళ్లుగా ఒక్క ఇటుక రాయి పెట్టుంటే ఒట్టే

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలంలో సచివాలయ భవన నిర్మాణాలు నత్తనడకే నయమనపించేలా కొనసాగుతోంది. నియోజకవర్గం లోని ఇతర మండలాల్లో ఇప్పటికే కొన్ని సచివాలయ భవన నిర్మాణాలు పూర్తి కావడంతో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రిబ్బన్ కటింగ్ కూడా చేసి ప్రారంభోత్సవం చేశారు. అయితే సత్యవేదు మండలంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారింది.ఇందుకు మండల పరిధిలోని కన్నవరం గ్రామ సచివాలయ భవన నిర్మాణమే నిదర్శనంగా నిలుస్తుంది.పౌర సేవలను ప్రజల ముంగిట్లోకి తీసుకు పోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగానే కన్నవరం సచివాలయ భవన నిర్మాణానికి 2019లో 40 లక్షల రూపాయలను మంజూరు చేశారు. భవన నిర్మాణ పనులను కన్నవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నేత భూషయ్యకు అప్పగించారు. ఈ నేపథ్యంలో గుత్తేదారులు భూశయ్య సచివాలయ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణంలో భాగంగానే కాంక్రీట్తో పునాదులు వేయడం జరిగింది. గోడలను నిర్మించదానికి అవసరమైన కాంక్రీట్ పిల్లర్స్ వేయడానికి ఇనుప చువ్వలను ఏర్పాటు చేసి పనులను ఆపేశారు.నిర్మాణ పనులు ఆగి మూడేళ్లు పూర్తి కావస్తున్న ఇంతవరకు ప్రగతి కనిపించిన దాఖలాలు లేవు.పునాదుల నిర్మాణం సంబంధించి ఇప్పటికే గుత్తేదారుడు భూసయ్యకు దాదాపు రెండున్నర లక్షల రూపాయలు చెల్లించినట్టు సంబంధిత పంచాయతీరాజ్ ఇన్చార్జి ఏఈ దేవిప్రసాద్ పేర్కొన్నారు.అయితే 2021లో ఆగిన నిర్మాణ పనులు ఇంతవరకు మొదలు కాలేదు.సచివాలయ భవన నిర్మాణాల ప్రగతిపై మండల పరిషత్ కార్యాలయంలో తరచూ సమీక్ష సమావేశాలు జరుగుతున్న ఆశించిన మేరకు నిర్మాణ పనులు వేగవంతం కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతోపాటు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో సచివాలయ భవన నిర్మాణాలపై సంబంధిత ఇంజనీర్లు పాఠాలు చదువుతున్నట్టు చదవడం సర్వ సాధారణంగా మారిపోయింది తప్ప,దీనిపై అవసరమైన చర్యలు తీసుకుని సచివాలయ భవన నిర్మాణాలను పూర్తి చేయించాలని ధ్యాస వారిలో లోపించడంపై విమర్శలకు దారి చేస్తోంది.సాధారణంగా నిర్మాణం ఆగి ఏడాది గడిస్తేనే గుత్తేదారులకు నోటీసులు ఇచ్చి ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించాలన్న వాదనలు వినిపిస్తున్నాయి.అయితే మండలంలో కొనసాగుతున్న సచివాలయ భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయించడంపై సంబంధిత ఇంజనీర్లు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కన్నవరం గ్రామ సచివాలయ భవన నిర్మాణంపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో పునాది నిర్మాణంలో భాగంగా వేసిన ఇనుప చువ్వలు చిలుము పట్టి పాడయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి.పైగా ఏపుగా చెట్లు పెరిగిపోవడంతో చిట్అడవిని తలపించేలా నిర్మాణ స్థలం కనిపిస్తోంది.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై స్పందించి కన్నవరం గ్రామ సచివాలయ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తిరుమలలో భద్రత ఇక వెంకన్నదేనా...!

నిఘా నిర్లక్ష్యం కాదా? అంటున్న నవీన్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రపంచ వ్యాప్త భక్తులు అనుక్షణం వచ్చివెళ్ళే అతిపెద్ద హిందూ ధార్మిక క్షేత్రమైన తిరుమల గిరుల్లో ప్రతిసారీ మానవ సహిత నిఘా వైఫల్యాలు, నిర్లక్ష్య ధోరణులతో కొండపై భద్రత, భక్తుల సురక్షిత పరిస్థితులు ఇకపై ఆ వెంకన్న స్వామిదేనా...! అనే అనుమానం బలపడుతోందని శ్రీవారి భక్తుడు, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తిరుమల కొండపై నుంచి ఏకంగా టిటిడికి చెందిన బస్సు సుమారు 45 కిలో మీటర్ల దూరంలో ఉన్న వెంకటగిరి సమీపం వరకు అనామకుల ద్వారా వెళ్లిన పరిస్థితిని నవీన్ కుమార్ రెడ్డి తీవ్రంగా పరిగణించి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో భద్రత పూర్తిగా పడకేసి టీటీడీ ఆస్తులకు, భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయని మేధావులు, భక్తులు, టీటీడీ శ్రేయస్సు కోరే స్థానికులు పదేపదే హెచ్చరిస్తున్నా పాలకుల్లో, అధికార గణంలో నిర్లక్ష్యం తాండవిస్తోందని ఆరోపించారు. అందుకు మరో ప్రత్యక్ష నిదర్శనమే ఈ బస్సు మిస్సింగ్ ఘటన అని పేర్కొన్నారు. తిరుమలలో భద్రత, తనిఖీలు ఎంత నిర్లక్ష్యం కాకుంటే తిరుమల గరుడాద్రి నగర్ టోల్ గేట్ సెక్యూరిటీ పాయింట్ దాటి అలిపిరి డౌన్ చెకింగ్ పాయింట్ ద్వారా టీటీడీ ఎలక్ట్రికల్ జీపీఎస్ బస్ ను గుర్తు తెలియని వారు వెంకటగిరి మార్గం వరకు ఎలా తీసుకువెళ్లారో... పాలకులు చెప్పాలని నవీన్ డిమాండ్ చేశారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిమంది భక్తులకు సమానంగా కొండపైన పోలీస్, విజిలెన్స్, ఎస్పిజి, అక్టోపస్ లాంటి అనేక నిఘా వ్యవస్థలు ఉన్నా ఏకంగా టీటీడీ బస్సును దర్జాగా కొండ నుంచి వెంకటగిరి మార్గం వరకు తీసుకెళ్లారంటే నిఘా వ్యవస్థల వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. బస్సులో బ్యాటరీ చార్జింగ్ అయిపోవడం వల్లే వదిలి వెళ్ళారా....లేకుంటే టీటీడీ వాళ్ళు కనిపెట్టే పరిస్థితి ఉండదేమో....? అనే భక్తుల అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. తిరుమల శ్రీవారి ఆలయ భద్రత విషయంలో కూడా భక్తులు, స్థానికులు టీటీడీ అధికారులను పదేపదే హెచ్చరిస్తున్నా "చెవిటి వారికి శంఖం ఊదినట్లు" వ్యవహరించడం.... "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందంగా పనిచేయడం బాధ్యతారాహిత్యం కాదా? అని తీవ్రంగా మండిపడ్డారు. మరి ముఖ్యంగా తిరుమల శ్రీవారి ఆలయంపై "డ్రోన్ కెమెరా" చెక్కర్లు కొట్టినప్పుడు, ఆనంద నిలయంపై "విమాన" రాకపోకలు కొనసాగిస్తున్నప్పుడు భక్తులు, మీడియా హెచ్చరిస్తున్నా "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరించడం వల్లే వరుస సంఘటనలు జరుగుతున్నాయని నవీన్ అభిప్రాయపడ్డారు. తిరుమల నిఘా వ్యవస్థల నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వం కూడా సీరియస్ గా తీసుకుని భద్రతను పూర్తిగా పటిష్టం చేయాల్సి ఉంటుందని సూచించారు. తిరుమల కొండ పై రాజకీయ పలుకుబడితో డిప్యూటేషన్ పై దీర్ఘకాలికంగా తిష్ట వేసి పనిచేస్తున్న వివిధ శాఖలలోని కొంతమంది అధికారులు శ్రీవారి ఆలయ భద్రతను గాలికి వదిలి తమ ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకో వడంలో నిమగ్నమైపోయారని దుయ్యబట్టారు. టీటీడీలో దీర్ఘకాలికంగా డిప్యూటేషన్ పై పనిచేస్తున్న అన్ని శాఖలోని అధికారులను సాగనంపండని నవీన్ డిమాండ్ చేస్తున్నారు. టీటీడీకి రెగ్యులర్ ఐఏఎస్ కేడర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)ను నియమించాలని కోరారు. తిరుమలలో భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీ పడకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, ఆలయ పవిత్రతను, భక్తుల మనోభావాలను కాపాడాలని శ్రీవారి భక్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నానని నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ

నిరాహార దీక్షలో పాల్గొన్న ముస్లిం మహిళలు సోదరులు

విశాలాంధ్ర - చంద్రగిరి: బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 11వ రోజు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ ల ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు సోదరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ లక్షల దొంగ ఓట్లను దారి మళ్లించడానికి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. కార్యకర్తలలో ధైర్యం నింపేందుకు లోకేష్ బాబు పాదయాత్ర సోమవారం నుండి కొనసాగిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుస్తుందనీ వైసిపి వారికి తెలుసు కాబట్టే ఇన్ని కుట్రలు కుతంత్రాలు కు పాల్పడుతున్నారని ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్లను, కార్యకర్తలను డైవర్ట్ చేయడానికి ఇన్ని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిఎల్వోల దగ్గర పనిచేయించుకోవడం మన హక్కని 100% దొంగ ఓట్లు నిర్మూలనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు బిఎల్వోల దగ్గర ఆరోజు జరిగిన ఓటరు వెరిఫికేషన్ పై లిఖితపూర్వక స్టేట్మెంట్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, సక్కూరి ధనంజయ రెడ్డి, అనార్కలి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లో

మధ్యాహ్నం భోజనం తిని విద్యార్థులకు అస్వస్తత

మెరుగైన చికిత్సకోసం రుయా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని వడమల పేట మండలం బంగారెడ్డి కండ్రిగ గ్రామంలో చిన్న పిల్లల ఐదుగురు అంగన్ వాడీ విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం భోజనం సమయంలోనే చేసిన తర్వాత వాంతులు విరచనాల్లో చిన్నపిల్లలకు కావడంతో దాంతో పిల్లలు అస్వస్థతకు గురయ్యారు పుత్తూరు సిడిపిఓ కసిరెడ్డి పద్మజా వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స నిమిత్తం ఐదుగురు చిన్నారులను మెరుగైన వైద్యం వెంటనే అందించడంతో ఆరోగ్యం పరిస్థితి మెరుగ్గా ఉందని సిడిపిఓ కసిరెడ్డి పద్మజ తిరుపతిలోని రుయా ఆస్పత్రికి రెండు రోజులుగా అబ్జర్వేషన్ లో పెడతామని డాక్టర్లు తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు పిల్లలు ఆరోగ్యం మెరుగ్గా ఉందని సిడిపిఓ అంగన్వాడి సూపర్వైజర్లు పిల్లలతోపాటు పలువురు వైద్యాధికారులు సూపర్వైజర్లు అంగనా టీచర్లు విద్యార్థి తల్లిదండ్రులు తిరుపతి రుయా ఆసుపత్రికి చేరుకున్నారు

25 నుండి ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు

ఆన్ లైన్ పరీక్షలు: డిఆర్ఓ

విశాలాంధ్ర-తిరుపతి: ఈనెల 25 నుండి 11 కేటగిరీలలో ఉద్యోగ నియామకాలకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆన్లైన్ పరీక్షలు నిర్వహణవుంటుందని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాట్లు జరగాలని జిల్లారెవెన్యూఅధికారి పెంచల కిషోర్ ఆదేశించారు ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఈనెల 25 నుండి అక్టోబర్ 6 వరకు ఈనెల 28 న అక్టోబర్ 2న మినహా ఈ పరీక్షలు 7 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ గ్రేడ్- టెక్నికల్ అసిస్టెంట్ (జియో-ఫిజిక్స్), గ్రౌండ్ వాటర్ సబ్-సర్వీస్, ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్, తెలుగులో జూనియర్ అనువాదకుడు,ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్,టెక్నికల్ అసిస్టెంట్ మైన్స్ మరియు జియాలజీ సబ్-సర్వీస్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, గ్రూప్-%×ు% సేవలు,సివిల్ అసిస్టెంట్ సర్జన్ సంబందించి ఈ పరీక్షలు పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ ఆన్లైన్ పరీక్షలని జిల్లాలో 3 కేంద్రాల్లో రెండు షెసన్స్ లో నిర్వహణ వుంటుందని అన్నారు. 3363 మంది హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల కేంద్రాల్లోవిద్యుత్ అంతరాయంలేకుండాచూడాలని, అభ్యర్థు లకు రవాణా ఏర్పాట్లు ఆర్టీ సి చూడలని అన్నారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ ప్రభాకర్, ఆర్టీసీ సత్యనారయణ, వైద్యశాఖ డా. ప్రకాష్, స్పెసల్ బ్రాంచ్ ఎస్ఐ చంద్రశేఖర్, రివెన్యూఅధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -పీలేరు:- పట్టణంలో పలు ప్రాంతాల్లో వైద్య బృందం ఇండ్ల వద్దకు వెళ్లి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. . ప్రజల అవసరార్థం ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది .అలాగే ఫ్యామిలీ డాక్టర్ ద్వారా వైద్య బృందం ఎంఎల్‌హెచ్‌పి లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు స్థానిక వాలంటరీలను సహాయంగా తీసుకొని ప్రాంతాల వారీగా విభజన చేసుకొని బృందాలుగా ఏర్పడి ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి వైద్య సహకారం నిర్వహించడం జరుగుతుం దని విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి అమృత తెలిపారు. ఈ కార్యక్రమం ఇంటి వద్ద పరీక్షలు నిర్వహించడం మంచి కార్యక్రమని తమకు ఎంతో మేలు జరుగుతోందని మండల ప్రజల అభిప్రాయం.

అంగన్వాడి హెల్పర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర -వరదయ్య పాలెం : వరదయ్యపాలెం మండలంలో శనివారం అంగ న్వాడి స్కూల్ దగ్గర హెల్పర్ల సమావేశం నిర్వహించారు .ఇందులో భాగంగా సత్య వేదు సిడిపిఓ దేవకుమారి మాట్లాడుతూ చిన్నపిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియప రచాలన్నారు. పౌష్టికాహారం ప్రతి తల్లికి బిడ్డకి అందేలా చూడాలని, అలాగే బాలింతలకు కూడా సమయానికి సరుకులు అందించాలని ఆమె కోరారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లల బాగోగులు ఆయాలు బాగా చూసుకోవాల న్నారు. మండలంలోని మినీ అంగన్వాడి కేంద్రాలు మినహా మిగిలిన అంగన్వాడి ఆయాలు అందరూ ఈ మీటింగుకు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి సూపర్వైజర్స్ యమునా మరియు జ్యోతి మాట్లాడుతూ మండలంలో ఏ అంగన్వాడి సెంటర్లో అవకతవకలు జరిగిన ఆయాలు పనితీరు బాగా లేకపోయినా సహించేది లేదని అలాంటి సెంటర్లలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్వాడి సెంటర్ల హెల్పర్లు పాల్గొన్నారు.

నేడు తుమ్మలగుంటలో రథోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్:శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.00 గంటలకు స్వామి వారు రథారోహణం చేసి పుర వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం రాత్రి 7 గంటల నుంచి అశ్వ వాహనంపై స్వామి వారు భక్తులను కటాక్షిస్తారు. సూర్య ప్రభ వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుధవారం నుంచి పద్మావతీ అమ్మవారి

ఆలయంలో పవిత్రోత్సవాలు

- పలు ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో 27వ తేదీ బుధవారం(ఎల్లుండి) నుంచి 29వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు 26వ తేదీ సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం,సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 27వ తేదీన పవిత్రప్రతిష్ఠ, 28న పవిత్ర సమర్పణ, 29న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి ఒకరు ఒక రోజు ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల్లో 26న అంకురార్పణ రోజున కల్యాణోత్సవం, వేదాశీర్వచనం, ఊంజల్‌సేవ, మొదటిరోజు 27న కల్యాణోత్సవం, వేదాశీర్వచనం, ఊంజల్‌సేవ, 28న రెండో రోజు తిరుప్పావడ సేవ, బ్రేక్ దర్శనం, కల్యాణోత్సవం, వేదాశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవ, 29న పవిత్రోత్సవాల్లో చివరిరోజు అభిషేకానంతర దర్శనం, బ్రేక్ దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, వేదాశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టీటీడీ రద్దు చేసింది.

పూనా ఒడంబడిక మోసానికి 91ఏళ్ళు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండల మాలమహనాడు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ పూన ఒడంబడిక మోసానికి 91 ఏళ్ళు అని ఆవేదన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆమరణ నిరాహారదీక్షతో అంబేద్కర్ తదితరులకు ఇష్టంలేకున్నా సరిగ్గా 88 ఏళ్ల క్రితం పూనా ఒప్పందం జరిగింది దాని ఫలితంగానే నేటికీ దళితులకు నిజమైన రాజకీయ అధికార భాగస్వామ్యం అందలేదని రాజకీయ రిజర్వేషన్లు పాక్షిక ప్రయోజనాన్నే అందించాయి సవర్ణ హిందువులు లేదా దళితేతరులు తమకు అనుకూలమైన దళితులే ఎన్నికయ్యేలా చేస్తున్నారు అవీ లేకుండా చేయాలని జరిగిన కుట్రలను అంబేద్కర్ ప్రతిఘటించడం వల్లనే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి లేకుంటే ఆ అవకాశమూ దక్కేది కాదని అన్నారు.శతాబ్దాలుగా అణచివేతకు, తరతరాలుగా వెలివేతకు గురవుతున్న వర్గాలకు విముక్తిని కలిగించడంలో రాజకీయాధికారం కీలకపాత్ర వహిస్తుందని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ భావించారు రాజ్యాంగపరంగా అది అక్షరాలా అమలు జరిగేలా చూసేందుకు అహరహం తపించారు కానీ అంబేద్కర్ తన ఆలోచనలకు ఆచరణ రూపాన్నిచ్చే ప్రతి సందర్భంలోనూ కొందరు మోకాలడ్డారు ఆయన ఆశించినది ఆశించినట్టు జరగకుండా, అణగారిన వర్గాలకు ఫలితాలను అందకుండా చేయడంలో కొంత మేరకు కృతకృత్యుల య్యారు. 87ఏళ్ళ క్రితం 1932 సెప్టెంబర్ 24న, సరిగ్గా ఇదే రోజున 'పూనా ఒడంబడిక' పేరిట దళితులకు ద్రోహం జరిగింది. ఇది రెండు విభిన్న సామా జికవర్గాల మధ్య కుదిరిన ఒప్పందం అంబేద్కర్, గాంధీలు ప్రత్యర్థులుగా నిలిచి పూనాలో కుదుర్చుకున్న ఆ ఒప్పందం దుష్ప్రభావం ఫలితంగానే నేటికీ దళితులకు నిజమైన రాజకీయాధికార భాగస్వామ్యం అందలేదని పునా ఒడంబడిక ద్వారా దళితుల రాజకీయ స్వాతంత్ర్యానికి జరగరాని నష్టం జరిగిపోపోయింది దళిత ప్రజాప్రతినిధులు నిజమైన రాజకీయ నిర్ణేతలుగా దళితుల పక్షాన నిల్వడానికి అడ్డుపడుతున్న అంశాలని తెలుసుకొవాలని రాజకీయ రిజర్వేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలు పరిమితమైనవే అయినా అవి అంబెడ్కర్ తన జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసి సాధించినవి ఆ హక్కును అనుభవిస్తున్న దళిత ప్రజాప్రతినిధులు రాజకీయవేత్తలు ఈ రోజుకైనా ఆత్మవాలోకనం చేసుకోక తప్పదని ఆవేదన వ్యక్తంచేశారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

కాణిపాకంలో గజవాహనంపై గణనాధుని చిద్విలాసం

విశాలాంధ్ర-ఐరాల: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిదేవస్థానంలో ఈనెల 18 వతేది నుంచి జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గజావాహన సేవ కన్నుల పండుగ గా జరిగింది. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రుడైన గజావాహనం పై సిద్ధిబుద్ధి సమేత స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈమేరకు ఆలయ వరుస ఉత్సవ ఉభయదార్లు అయిన కాణిపాకం గ్రామానికి చెందిన వాన్నియర్ నాయకర్ వంశి స్థులు ఉభయదార్లు గా వ్యవహరించి ఉదయం స్వామి వారి ములవిరాట్ కు వివిధారకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం చామంతి, మల్లె,జాజి తదితర విదేశ పరిమిళ పుష్పాలతో దే దివ్య మానంగా అలంకరించి భక్తులకు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించారు.తరువాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, పంచామృతం పంచిపెట్టారు. అదేవిధంగా ఉభయదార్లు ప్రధాన ఆలయంలో గర్భాలయం,అంత్రాలయం, అర్ధమండపం, అన్వేటిమండపం, బంగారు ధ్వజ స్థంభం ,శుభద మండపం , తదితర ప్రాంతాల్లో వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పాలతో, మామిడి తోరణాలతో అరటి బో ద్దెలు, తో సర్వంగా సుందరంగా ఆలంకరించారు. ఆనంతరం రాత్రి అన్వేటి మండపంలోయాగశాలలో ఉన్న సిద్ధి బుద్ధి సమేత ఉత్సవ మూర్తులను వేద పండితులచే మంత్ర ఘోష చరణాల నడుమ అభిషేకించారు.అలాగే వివిధారకాల పరిమిళ పుష్పాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాల తో అలంకరించి గజావాహనంపై గణనాధుని ఉంచి కాణిపాకం పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఈ ఈ వెంకట నారాయణ, ఆలయ ఎ ఎఈవోలు ఎస్వీ కృష్ణా రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,హరిమాధవరెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి,పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, టెంపుల్ ఇన్ స్పెక్టర్లు పి.బాబు,పి.సురేష్ బాబు,లతో పాటు ఆలయ సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉచిత వైద్య శిబిరంలో

ప్రఖ్యాత నిపుణులైన డాక్టర్ల చే వైద్యం: జెడ్పి ఛైర్మెన్



విశాలాంధ్ర - వి. కోట: ఈ నెల 26 వ తేదీన ఉమ్మడి చిత్తూరు జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు (వాసు)62 వ పుట్టిన రోజును పురస్కరించు కొని మండలంలోని పి. కొత్తూరు గ్రామంలో ఉన్న తన నివాసం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ,(శస్త్ర చికిత్సలు) కంటి జబ్బులు, ఒబేసిటీ, గైనకాలజీ,(స్త్రీ ప్రసూతి) యోరాలజీ (కిడ్నీ,) ఈ ఎన్. టి (చెవి, ముక్కు, గొంతు,) పీడియాట్రీషియన్ (చిన్నపిల్లల వ్యాధులు) డెంటిస్ట్ (పళ్ళు,)సైక్రియాటిస్ట్ (మానసికవ్యాధులు), డెర్మటైటిస్ (చర్మవ్యాధులు,) న్యూరాలజీ (నరాల వ్యాధులు) కిడ్నీ, డయాలసిస్, ఆంకాలజీ (క్యాన్సర్) పరీక్షలతో పాటు కార్డియాలజీ (గుండె సంబంధిత) వ్యాధులకు ఆయా విభాగాల నిపుణులైన ప్రఖ్యాత బెంగళూరు ఆక్స్ ఫర్డ్ ఆసుపత్రి వైద్యులచే పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇదే సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆసక్తి గలవారు ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రమాదాల లోనో లేక ఇతర సమయాల్లో లోనో ప్రాణాలు పాయ స్థితిలో ఉన్న ఇతరుల ప్రాణాలను కాపాడాలనుకునే వారు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మదర్ తెరిసా విద్యార్ధుల ప్రభంజనం

విశాలాంధ్ర-పలమనేరు:2023,23వ తేదీ న విడుదలైన ఎస్వీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థులు బీకాం నందు హర్షిత(9.63) మౌనిక(9.54) తేజశ్రీ (9.48) లహరి(9.42) మేఘన(9.26) చందు(9.14) బి బి ఏ నందు ఆయిషా పిర్ దోస్(9.43) వనిత శ్రీ (9.13) దీపిక(8.97) బిసిఏ నందు రేష్మ(9.04) భాను ప్రకాష్(8.95) బీఎస్సీ నందు దీపిక(9.60) బిందు(9.52) చరణ్(9.47) కలైవాణి (9.41) లిఖిత(9.41) వైష్ణవి(9.37) చైతన్య(9.30)జీఎస్ జీపిఏ సాధించారు. మూడవ సెమిస్టర్ నందు210 డిస్ట్రక్షన్ల121 ప్రథమ శ్రేణి యందు ఉత్తీర్ణు లైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,వారిని అభినందించారు.

ఘనంగా గణనాధుని నిమజ్జనం

విశాలాంధ్ర -ఐరాల: ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ, ఎగువ గూబల వారి పల్లి నందు వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎగువ గుబల వారి పల్లె నందు గణపతి ప్రతిమను నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్వామివారి ప్రతిభను ఊరేగింపుగా తీసుకువచ్చారు. యువత కేరింతల నడుమ బళ్లారి డ్రమ్స్ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు ఘనంగా జరిగింది .ఈ ఊరేగింపులో మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేయడం అందర్నీ ఆకట్టుకున్నారు .జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారిని ఎగువ గూబల వారి పల్లి పురవీధుల గుండా ఊరేగించారు .దీంతోపాటు ప్రతి వీధిలోను స్వామివారికి గ్రామస్తులు పూజలు అందజేసి, స్వామివారి ప్రసాదాలు అందుకున్నారు. ఊరిలోని పెద్దలు పిల్లలు అందరూ కలిసి ఎంతో సంతోషంగా ఆనందంగా స్వామి వారిని గూబలవారిపల్లి దిగవూరు నందు చెరువులో నిమజ్జనం చేశారు. ఊరి పెద్దలు బాలకృష్ణ, గూడేలిచంద్ర , మని మరియు గ్రామ యూత్ కలసి పండగను సంబరంగా చేశారు.

తెదేపా అభిమాని మృతితో కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం :మండల పరిధిలోని విజలాపురం గ్రామ నివాసి తెలుగు దేశం పార్టీ వీరాభిమాని కిషోర్ శనివారం రాత్రి అకాల మరణం చెందడం తో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆదివారం తెదేపా నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం తెలుగు దేశం పార్టీ ద్వారా మృతుని కుటుంబానికి తక్షణ సాయం గా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మరియు విజలాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, పత్ర నారాయణాచారి, వేణప్ప, విజయ్ కుమార్ రెడ్డి, నియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

పేలిన నాటు బాంబు.. భారీ శబ్దాలతో ఉలిక్కిపడ్డ ప్రజలు

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం కలమందలవారిపల్లి లో ఉన్న స్కూలు వరండాలో టపాసుల మందు పేలడంపై సోమల నరసింహులు కేసు నమోదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే వంగసానివారిపల్లిలో కాపురం ఉండు వినోద్ ఏ చంటి, మరికొంతమంది తమ పొలాల్లో ఎలుకలను పట్టడానికి, పులిచెర్ల మండలానికి చెందిన గంగరాజు, రాజశేఖర్ లను పిలవడంతో వారు కలమందలవారిపల్లి వద్దకు వచ్చి అక్కడ ఉన్న స్కూలు ఆవరణంలో శనివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో అడవి పందులను చంపడానికే ఉపయోగించే టపాసుల పౌడర్ ను స్కూలు ఆవరణలో గల కిటికీకి తగిలించుచుండగా అది క్రింద పడి పేలడంతో ఇరువురికి గాయాలై పారిపోయారు, గ్రామస్తులు ద్వారా సమాచారం తెలుసుకొని స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ పోలీస్ లకు ఫిర్యాదు చేసారు. సోమల నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేసారు.

చంద్రబాబు అరెస్ట్‌లో కేంద్రం పాత్ర ఉంది

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

విశాలాంధ్ర-చిత్తూరు: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ లో కేంద్ర బిజెపి ప్రభుత్వ పాత్ర ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఆరోపించారు. ఆదివారం అయిన చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసిన తీరును కాంగ్రెస్ పార్టీ ఇదివరకే ఖండించిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఒక పార్టీకి జాతీయ అధ్యక్షుడైన చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంలో బిజెపి పాత్ర కీలకంగా ఉన్నట్లు చెప్పారు. దేశంలో పలు ప్రతిపక్ష పార్టీల నేతలను ఇదే తరహాలో అరెస్ట్ చేశారన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం విధివిధానాల పక్కన పెట్టి అరాచకాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ లో కేంద్రం పాత్ర ఉందని తెలిసినా కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేకపోయారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవకుమార్ రెడ్డి ,టిక్కీ రాయల్ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు

సాంకేతిక అభివృద్ధికి కి బాటలు వేసింది బాబే

సాంకేతిక నిపుణుల నిరసన దీక్షలో గురుసాల కిషన్ చంద్

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మాజీ ముఖ్యమంత్రి టిడిపి అదినేత చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడు అని మీడియా కోఆర్డినేటర్ కిషన్ చంద్ అన్నారు. జీడి నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా 13 రోజులుగా తెలుగు తమ్ముళ్లు రిలే నిరాహారదీక్ష చేపడుతున్నారు.కాగా ఆదివారం నియోజకవర్గ స్థానికులు సంకేతిక నిపుణులుగా చెన్నై, బెంగుళూరు,తదితర ప్రాంతాల స్థిరపడిన వారు కూడా వచ్చి దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గురుసాల కిషన్ చంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, ఈ నేపధ్యంలో నే పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా రాష్ట్ర వ్యాపితంగా నే కాకుండా,విదేశాల్లో కూడా తెలుగు ప్రజలు తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారన్నారు. సాంకేతిక నిపుణులను తయారు చేసి వ్యవసాయం తో పాటు సాంకేతికంగా కూడా అభివృద్ధి చేసిన ఘనత ఒక్క చంద్రబాబు కే దక్కిందన్నారు. అభివృద్ధి లో దేశ వ్యాపితంగా మన్ననలు పొందిన విజన్ ఉన్న నాయకుడని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పనిచేసిన అవినీతి మచ్చ లేని నాయకుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష్యపూరిత ధోరణి తో అవినీతి బురదజల్లే ప్రయత్నం చేసారన్నారు. దుర్మార్గపు వైకాపా పాలనను అంతమొందించడానికి అన్ని వర్గాల వారు ఎదురుచూస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ కు మారుపేరు, నిజాయితీ కలిగిన తమ నాయకుడు త్వరలోనే కడిగిన ముత్యం లా బయటికి వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభావశీలుర గుర్తింపు కమిటీ సభ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు,వెదురుకుప్పం మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి,మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి,బియం రవి,చెంగ్రాయ రెడ్డి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐటి ఉద్యోగులు,నాన్ ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరసనగా మహిళలు క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర-పుంగనూరు: వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని వనమల దీన్ని గ్రామంలో శనివారం రోజు రాత్రి గ్రామంలోని మహిళలంతా క్యాండిల్ ర్యాలీ గ్రామ వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రం తో పాటు విడిపోయిన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే అగ్రగామిగా నిలిపి ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన మహా నేతను అక్రమంగా దుర్మార్గంగా కక్షపూరితంగా ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ అరెస్టు చేసి జగన్మోహన్ రెడ్డి జేబు సంస్థ సిఐడి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సైకో పోవాలి చంద్రబాబు రావాలి అనే నినాదం రాష్ట్రవ్యాప్తంగా మొదలు కావాల్సిన అవసరం ఉందన్నారు ఇదేవిధంగా మనకేమంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు సైలెంట్ గా ఉంటే రాష్ట్రంలో రాజ్యాంగం అములు కాదన్నారు రాబోయే రోజుల్లో సామాన్య ప్రజలను కూడా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు 14 సంవత్సరాలు సీఎంగా ప్రతిపక్ష నేతగా 14 సంవత్సరాలు పనిచేసిన నారా చంద్రబాబునాయుడుని ఇంత ఇబ్బంది పెట్టారంటే రేపు సామాన్యుల పరిస్థితి ఎట్లుంటుందో ప్రజల అర్థం చేసుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రియాశీలక కార్యకర్తలే జనసేనకు బలం

- కోట్లు కొల్లగొట్టే నాయకులు లేకపోవడం మా పార్టీ చేసుకున్న అదృష్టం
- ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతాం - దెబ్బతిన్న వారిని తొక్కుకుంటూ పైకి రావాలన్న నీచరాజకీయం జనసేన చేయదు
- ఒక్కో క్రియాశీలక సభ్యుడు పది మంది తటస్థ ఓటర్లను ప్రభావితం చేయాలి
- ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం అనంతరం మీడియాతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :అధికార పార్టీ పెట్టే అక్రమ కేసులకు జనసేన భయపడదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు.సైనికులు భూములు దోచుకుంటేనో స్కామ్‌లు చేశారనో కేసులు పెట్టించుకోలేదని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తుంటే కేసులు పెడుతున్నారన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయితీలోని నిశాల్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం అనంతరం నాగబాబు మీడియాతో మాట్లాడారు. గతంలో రాయలసీమ జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో చిత్తూరు, కడప జిల్లాల్లో పర్యటించలేదన్నారు. అందుకే తమ పార్టీ నాయకుల్లో ఆత్మ స్థైర్యం నింపి, క్షేత్ర స్థాయిలో జరిగే అనేక అంశాలపై అందరితో మాట్లాడేందుకు వచ్చామన్నారు.జనసైనికులు చిన్నచిన్న కార్యక్రమాలు చేసినా సరే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసైనికులు ఇలాంటి కేసులకు భయపడరన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రజాప్రతినిధులు చేసే అన్యాయాలు, అక్రమాలకు ఎదుర్కొనే ప్రయత్నంలో తమ నాయకులపై అనేక చేసులు పెట్టారన్నారు. తమ నాయకులు న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తే కేసులు పెడుతున్నారన్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టిన సందర్భంలో ఆయన్ని కలిసి భవిష్యత్ లో టిడిపి జనసేన కలిసి పోటీ చేయడానికి తమ పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎవరు సిఎం అవ్వాలనే దానికంటే ముందు ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. తమ నాయకుడికి ప్రజల శ్రేయస్సు ముఖ్యమన్నారు. పార్టీ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. టిడిపి కూడా అదే ధోరణితో ఉండటం వల్ల కలిసి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరు సిఎం కావాలనేది కాలమే నిర్ణయిస్తుందన్నారు. జనసేనలో నాయకత్వ లోపం లేదని, జనసైనికు లంతా నాయకులేనన్నారు. కోట్లు కొల్లగొట్టే నాయకులు తమ పార్టీలో లేకపోవడం తమ అద్రుష్టమన్నారు. ఒకరు దెబ్బతింటే వారిని తొక్కేసి పైకి రావాలని జనసేన ఎప్పటికీ ప్రయత్నం చేయదన్నారు. అవకాశవాద రాజకీయాలు, నీచ రాజకీయాలను జనసేన ఎప్పటికీ చేయదన్నారు. చంద్రబాబు ఆ పరిస్థితిల్లో ఉన్నప్పుడు ఆయనకు, టిడిపికి తమ నాయకుడు ఒక భరోసా ఇచ్చారన్నారు. జనసేనలో 99 శాతం మంది పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉన్నారన్నారు. ఎవరైనా ప్యాకేజ్ స్టార్ అంటే చెప్పుతో కొడతామన్నారు. డాక్టర్ హరిప్రసాద్ లాంటి నాయకులు చిత్తూరు జిల్లాకు చాలని, భూ ఆక్రమణలు చేసిన వాళ్ళు, వందల కోట్లు దోచుకున్న వారు తమకు అవసరం లేదన్నారు. వారాహి యాత్ర రాయలసీమలో చాలా బలంగా నిర్వహించబోతున్నామన్నారు. అంతకు ముందు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దౌర్జన్యాలు దోపిడీలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయ కుండా ప్రజా సమస్యల పట్ల జనసైనికులు పోరాటం చేస్తున్నారన్నారు. శాండ్, ల్యాండ్, వైన్, మైన్ ను అధికార పార్టీ నాయకులు దోచుకుంటు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి పార్టీ జెండాను గడపగడపకూ తీసుకువెళ తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, జనసేన పార్టీ ఆస్ట్రేలియా కో ఆర్డినేటర్ కలికొండ శశిధర్, జనసేన నేతలు కిరణ్ రాయల్, రాజారెడ్డి, కీర్తన, నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు.

తిరుమలలో వేడుకగా బంగారు గొడుగుకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే బంగారు గొడుగు ఉత్సవం ఆదివారం సాయంత్రం తిరుమలలో ఘనంగా జరిగింది. సెప్టెంబరు 25వ తేదీ సోమవారం శ్రీవారి రథోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార సంప్రదాయం మేరకు ముందురోజు సాయంత్రం శ్రీవారి కల్యాణకట్ట సిబ్బంది ఆధ్వర్యంలో నూతన ఛత్రస్థాపనాన్ని చేస్తారు. ఇందుకోసం ప్రధాన కల్యాణకట్టలో బంగారు గొడుగుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో మొట్టమొదటి మంగల కట్ట (కళ్యాణ కట్ట)ను ఏర్పాటుచేసి యాత్రికులకు తలనీలాలు సమర్పించుకునే వసతి కల్పించిన పంతులు గారి వంశస్థులు వంశపారంపర్యంగా శ్రీవారి రథానికి గొడుగు సమర్పించడం ఎంతోకాలంగా ఆచారంగా వస్తోందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రారంభమైన ఈ ఆచారం ఆ తర్వాత మహంతుల పాలనలో కూడా కొనసాగిందని చెప్పారు. 1946వ సంవత్సరంలో పంతులు వంశస్థులైన ధర్మకర్త శివరామయ్య, టీటీడీకి మధ్య జరిగిన ఒప్పందం మేరకు కళ్యాణకట్టను టీటీడీకి అప్పగించారని తెలిపారు. అప్పట్లో జరిగిన ఒప్పందం మేరకు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంలో పంతులుగారి వంశస్థులు బంగారు గొడుగుకు పూజలు నిర్వహించి తిరుమల మాడవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారి రథానికి బంగారు గొడుగు ప్రతిష్టించే ఆచారం కొనసాగుతోందన్నారు. పంతులుగారి ప్రస్తుత వంశీకుడైన పంతులు గారి రామనాథన్ ఆధ్వర్యంలో కల్యాణకట్ట క్షురకులు, సిబ్బంది, సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు యానాదయ్య, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, కల్యాణకట్ట డెప్యూటీ ఈవో సెల్వం, ఏఈవో రమాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మొక్కలు పంపిణీ లక్ష్యం

మండలంలో ఇంటింటా మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో ఇంటింటా ఉచితంగా మొక్కలు పంపిణీ కార్యక్రమాన్నిఉమ్మడి చిత్తూరు జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు కుమారుడు నరేంద్ర శ్రీనివాసులు లక్ష మొక్కలు పంపిణీయే లక్ష్యంగా మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి స్వయంగా మొక్కలను అందజేస్తున్నారు. జామ, నిమ్మ, నెల్లి, పనస, కరివేపాకు, పెద్దవేప, లక్ష్మణ ఫలం తదితర మొక్కలను ప్రత్యేక వాహనంలో గ్రామాలకు తీసుకెళ్లి స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అందిస్తున్నారు. రైతులకు పొలాలవద్దే కాకుండా ఇళ్ల వద్ద మొక్కలు పెంచుకునే ఆశక్తి కలవారు ఎవరైనా సరే మొక్కలు కావాలంటే తనను సంప్రదించాలని కోరారు. పి. కొత్తూరు గ్రామంలోని జెడ్పి క్యాంపు కార్యాలయం వద్ద మొక్కలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పటి వరకు ఇరవేల మొక్కలు పంపిణీ చేశామని పేర్కొన్న ఆయన మొక్కల పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగే కార్యక్రమమన్నారు.

పరుగు పందెంలో మొదటి స్థానం

విశాలాంధ్ర-పలమనేరు :ఈనెల గుంటూరులో నిర్వహించిన 36వ అంతర్ జిల్లా క్రీడా పోటీలలో పలమనేరుకు చెందిన విద్యార్థినీ 3 కి మీ పరుగు పందెంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. పలమనేరులోని ఈమాస్ స్విస్ రిఫరల్ పాఠశాలకు చెందిన లక్ష్మీ ప్రసన్న చిత్తూరు జిల్లా నుండి ఎంపిక చెందింది. మూడు కిమీ పరుగు పందెంలో తన ప్రతిభ కనబరిచి మొదటి స్థానం కైవశం చేసుకొని జిల్లాకు మంచి పేరు తెచ్చింది. ఈమాస్ స్విస్ పాఠశాల ప్రిన్సిపాల్ క్యతీన్ జాకబ్ సంతోషం వ్యక్తపరుస్తూ, విద్యార్థి లక్ష్మి ప్రసన్నను, కోచ్ జలాల్ ను, పాఠశాల సిబ్బందిని అభినందించారు.

పచ్చదనం పరిశుభ్రత

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం స్థానిక శ్రీ కొల్లా వెంకట్రామ నాయుడు ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు జరిగినవి సదరు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రపరిచి మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు మాట్లాడుతూ సేవ పరమయో ధర్మం గా మహాత్మా గాంధీ శతజయంతి వేడుకలు భాగంగా 1969 సంవత్సరంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 24న దేశవ్యాప్తంగా ప్రారంభించారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జయరాం మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి సమాజ అవసరాలు గుర్తించి వాటికి పరిష్కరిస్కారము చూపాలని సామాజిక మరియు పౌర బాధ్యతలు బాధ్యత కలిగి ఉండాలి కమ్యూనిటీ భాగస్వామ్యం పరస్పర సహకారం పెంపొందించాలని జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని తెలియజేశారు.

ఘనంగా గణనాధుని నిమర్జన

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలంలోని ప్రధాన కేంద్రం కూడలి వద్ద వినాయక నిమజ్జనలో చెరువు ముందర గ్రామ ప్రజలు మరియు యువత అందరూ కలిసి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజించి నిమజ్జన నిమిత్తం వాహనాలపై తరలిస్తూ గాన బజానాలతో ఆనందంగా నిమర్జనం చేశారు, కార్యక్రమంలో ఎలాంటి అపసృతులు జరగకుండా గుడిపాల పోలీసు యంత్రాంగం జాగ్రత్తలు తీసుకొని నిమర్జన సవ్యంగా జరిగేటట్లు కార్యక్రమంలో పోలీసులు పాల్గొని గణనాథుని నిమజ్జన చేశారు.

అంగన్వాడీ సిబ్బందిని అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు నియోజకవర్గ పరిధిలో కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సిబ్బందిని పోలీసులు అడ్డుకున్నారు. అంగన్వాడీల సమస్యలు పై వివిధ యూనియన్లు,సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ అనగా నేడు ఛలో విజయవాడ కార్యక్రమానికి ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచే పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు.విజయవాడ లో నిరసనకు వెళ్ళడానికి ఎటువంటి అనుమతులు లేవు అంటూ నోటీసులు అందించారు. కొందరు అంగన్వాడీ కార్యకర్తలు ముందస్తుగా నే నిరసన స్థలానికి చేరుకున్నట్లు సమాచారం. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి విజయవాడకు వెళ్తుంటే ప్రభుత్వం పోలీసులతో అడ్డుకోవడం దురదృష్టకరం అని యూనియన్ నేతలు,అంగన్వాడీ కార్యకర్తలు వాపోతున్నారు.

చంద్రబాబుకు మద్దతుగా మీవెంటే మేమంతా

విశాలాంధ్ర - రామకుప్పం : చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం మండల పరిధిలోని ఆవులకుప్పం పంచాయతీ కి చెందిన తెలుగు యువత ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని మీ వెంటే మేమంతా అంటూ ఆయనకు మద్దతుగా నేను సైతం నీ వెంట చంద్రన్నా అంటూ చంద్రబాబు కు సంఘీభావంగా పోస్టు కార్డు ద్వారా తమ మద్దతు ప్రకటించారు కార్యక్రమంలో రాష్ట్ర ఈడిగ సాధికార సమితి సభ్యుడు చంద్రశేఖర్ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెంకటాచలం మరియు తెదేపా నాయకులు నాగరాజు నాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

తిరుపతి ఐఐటీని సందర్శించిన సజ్జన్ జిందాల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జేఎస్ డబ్ల్యూ, బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ తన సతీమణి సంగీత జిందాల్ తో కలసి శనివారం తిరుపతి జిల్లా ఏర్పేడు వద్ద గల ఐఐటీ విద్యాసంస్థను మొట్ట మొదటగా సందర్శించారు. ఐఐటీ డైరెక్టరు కేఎస్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సజ్జన్ జిందాల్ ఐఐటీ పనితీరుపై సమీక్షించారు. తిరుపతి ఐఐటీలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఐఐటీ విద్యార్థులకు పరిశోధనతో కూడిన విద్య అందిస్తున్నారని కొనియాడారు. తిరుపతి ఐఐటీ అతి తక్కువ సమయంలో అనేక విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ కల, అభిరుచి నెరవేర్చుకోవడానికి అంకితభావంతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా, బోయి భీమన్న సేవలు మరువలేనని

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సంస్కర్తలు గుర్రం జాషువా, బోయి భీమన్న సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. సాహిత్య పక్షంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో గల సరస్వతి శిశుమందిర్ లో సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం గుర్రం జాషువా, బోయి భీమన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...గుర్రం జాషువా సమాజంలో వివక్షతకు, కులతత్వానికి వ్యతిరేకంగా రచనలు చేశారన్నారు. దేశ భక్తి, జాతీయాభిమానం కలిగిన మహనీయుడు అని కొనియాడారు. భరతమాత, శివాజీ గురించి రచనలు చేశారన్నారు. ఈయన రాసిన క్రీస్తు చరిత్రకు జాతీయ పురస్కారం లభించిందన్నారు. ఇక బోయి భీమన్న ఒకే జాతి ఒకే సంస్కృతి అనే ఆలోచనతో సమాజంలోని వికృతిని తొలగించడానికి గుడిసెలు కాలిపోతున్నాయ్, పాలేరు వంటి అనేక రచనలు చేశారన్నారు. సమాజహితం కోసం కృషి చేసిన ఈ మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమరసతా సమాజాన్ని నిర్మిద్దాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజూరు బాల సుబ్రహ్మణ్యం, కోదూరు సత్యం, పసల వీరాస్వామి, ఉపాధ్యక్షులు పిళ్ళారి బత్తెనయ్య, కార్యదర్శి డి.వి.వి శ్రీనివాసరావు, కృష్ణంరాజు, సురేష్, సమరసతా వేదిక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సేవలు అభినందనీయం:డిఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సేవలు అభినందనీయమని శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు అన్నారు. హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భీమారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఎన్నో కార్యక్రమాలకు వెళ్లానని ఇటువంటి సేవా కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా పిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో తనను కూడా భాగస్వామి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందికి ఇలాంటి సేవ చేయాలని సంస్థ వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్, బాబా ఫరీద్, కంఠా ఉదయ్, రాజేశ్వరరావు, కోళ్ల హరి నాయుడు, ఢిల్లీ బాబు,ట్రాఫిక్ ఏఎస్ఐ రియాజ్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డాలర్ గ్రూప్ అధినేత

విశాలాంధ్ర- రామచంద్రాపురం: మండల కేంద్రంలో బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు ముందుగా మండల కేంద్రము లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయకుడు ప్రత్యేక పూజలో డాలర్స్ గ్రూప్ అధినేత చమరపాకు దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా చేరుకున్న ఆయనకు బాల వినాయక కమిటీ నిర్వాహకులు యువత ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం యువత ఉట్టికొట్టే కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఐకమత్యంతో యువత చేస్తున్న మహత్తర కార్యక్రమాన్ని చూసి అభినందించారు. మీరు ఏ కార్యక్రమం చేపట్టినా నావంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు అనంతరం వినాయక విగ్రహం వాహనంపై ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భారీ సంఖ్యలో యువత పాల్గొని స్వామివారి కి ప్రత్యేక అలంకరణ చేసి మిట్టూరు, కమ్మకండ్రిగ, గంగిరెడ్డి పల్లి, రామిరెడ్డిపురం,గంగమాంబపురం,పి వి పురం, బలిజపల్లి, సంజీవరాయపురం మీదుగా ఊరేగిస్తూ రాయల చెరువులో భక్తిశ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోయువత, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

సూర్య, చంద్ర ప్రభ వాహనాలపై సర్వాంతర్యామి

- గోవింద నామ స్మరణలతో మారుమ్రోగిన తిరుమలగిరులు

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం ఉదయం.. రాత్రి శ్రీ మలయప్పస్వామివారు సూర్య చంద్రప్రభ వాహనాలపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. సూర్యమండల మధ్యస్థుడై హిరణ్మయ స్వరూపుడిగా రామకృష్ణ గోవింద అలంకారంలో భక్తులను కటాక్షించారు. శ్రీ మలయప్పస్వామివారు శంఖు చక్రాలు, కత్తి, విల్లు, బాణం, వరద హస్తంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.

సూర్యప్రభ వాహనం - ఆయురారోగ్యప్రాప్తి

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. రాత్రి శ్రీమలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ తన రాజసాన్ని భక్తులకు చూపుతాడు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను చంద్రప్రభ వాహన దర్శనం నివారణ కలిగిస్తుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బోర్డు సభ్యులు సీతా రెడ్డి, అశ్వర్థనాయక్, సుబ్బరాజు, శేషుబాబు, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'అదనం'గా ఇస్తేనే... జగనన్న ఇళ్ల నిర్మాణంలో

కాంట్రాక్టర్ల లింకు - లబోదిబోమంటున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-తొట్టంబేడు: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు పెద్ద కష్టం వచ్చి పడింది. శ్లాబ్ వేయడానికి 'అదనం'గా డబ్బు ఇవ్వాలని కాంట్రాక్టర్లు పట్టు పడుతున్నారు. అదనపు సొమ్ము ఇచ్చిన వారి ఇళ్లకు మాత్రమే శ్లాబ్ వేస్తున్నారు. ఇవ్వలేని వారికి మొండి చెయ్యి చూపుతున్నారు. ఫలితంగా ఇళ్ల నిర్మాణాలు అర్ధంతరంగా ఆగిపోతున్నాయి. కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణం ఆపేస్తుండటంతో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. 'అదనం' విషయం అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. అర్హులైన వారికి పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు... గ్రామీణ ప్రాంతాల్లో ఒకటన్నర సెంటు స్థలం ఇళ్ల కోసం కేటాయించారు. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ.1.80లక్షలు విడుదల చేస్తోంది. అయితే ఈ ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క పైసా కూడా విడుదల చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో మాత్రమే లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాల్సి వస్తోంది. ఇటుక, సిమెంటు, స్టీలు, ఇసుక వంటి సామాగ్రి ధరతో పాటు కూలీలు విపరీతంగా పెరిగి పోవడంతో ఇంటి నిర్మాణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. ఈ భారం భరించలేక 90శాతం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేదు. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించింది. మొదట్లో కాంట్రాక్టర్లు కూడా ఎవరూ ముందుకు రాలేదు. అయితే ఇంటి నిర్మాణ వ్యయాన్ని మొదట లబ్ధిదారుని ఖాతాలో జమచేసి... ఆ సొమ్మును వెంటనే కాంట్రాక్టరు ఖాతాలోకి వెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఓ ఒప్పందం కుదుర్చుకుంది. ఇంటి నిర్మాణ బిల్లు లబ్ధిదారుని ఖాతాలో పడిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఈ ప్రైవేటు బ్యాంకు వారు కాంట్రాక్టరు ఖాతాకు జమ చేస్తారు. ఇందుకోసం వారు ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించుకున్నట్లు సమాచారం. ఈ విధానంతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి చాలా మంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. వీరిలో అత్యధికులు అధికార పార్టీకి చెందిన వారే. రాజకీయ పలుకుబడితో వీరు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టు దక్కించుకున్నారు.

ఒప్పందం ఉల్లంఘించి...

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు తోనే ఇంటి నిర్మాణం పూర్తి చేస్తామని... తమకు ఎలాంటి అదనపు సొమ్ము ఇవ్వాల్సిన పని లేదని లబ్ధిదారులతో కాంట్రాక్టర్లు మొదట్లో ఒప్పందం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.1.50లక్షలు విడుదల చేస్తుంది. మిగతా రూ.30వేలు వీరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇస్తారు. ఒకవేళ లబ్ధిదారులు వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకుని ఉంటే ఇంటి నిర్మాణానికి ఈ సొమ్ము ఇవ్వరు. మళ్లీ కొత్త ఆర్థిక సంవత్సరం వరకు వీరు వేచి ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునే వారికి ఉపాధి హామీతో సంబంధం లేకుండా మొత్తం రూ.1.80లక్షలు ఇచ్చేస్తారు. ఈ నిబంధన కథ అలా ఉంచితే... కాంట్రాక్టర్లు అదనంగా డబ్బు ఇవ్వాలని లబ్ధిదారులను వేధిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. జగనన్న కాలనీల్లో శ్లాబ్ వేయడానికి రూ.10వేలు నుంచి రూ.20వేలు వరకు కాంట్రాక్టర్లు డిమాండు చేస్తున్నారు. ఈ అదనపు సొమ్ము ఇస్తేనే శ్లాబ్ వేస్తామని వారు తెగేసి చెబుతున్నారు. ఇంత సొమ్ము తాము ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వాలని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ అదనపు సొమ్ము ఇవ్వని కారణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని జగనన్న కాలనీల్లో చాలా వందలాది ఇళ్లు నిర్మాణం అర్ధంతరంగా ఆగి పోయింది. శ్రీకాళహస్తి మండలం మద్దిలేడు వద్ద గల జగనన్న కాలనీలో కూడా ఇదే దుస్థితి. ఇక్కడ ఇళ్ల నిర్మాణం ఆపేయడంతో కాలనీలో పిచ్చి మొక్కలు పెరిగి పోతున్నాయి. కాంట్రాక్టర్లు చాలా చోట్ల గోడలు మాత్రమే నిర్మించి మిగతా పనులు ఆపేశారు. బిల్లులు మొత్తం కాంట్రాక్టర్లు తీసుకున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అందుకే పనులు ఆపేశారని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇందులో ఎంత వాస్తవం ఉందో గృహ నిర్మాణ శాఖ అధికారులకే ఎరుక.

కళా విహీనంగా...

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం అర్ధంతరంగా ఆపేయడంతో అవి కళా విహీనంగా మారిపోయాయి. కాంట్రాక్టర్లు నిధులు తీసేసుకుని పనులు మాత్రం ఆపేశారు. చాలా ఇళ్ల శ్లాబ్ వేయలేదు. ఇక కిటికీలు, ద్వార బందాలు, తలుపులు బిగించాల్సి ఉంది. అదేవిధంగా మరుగుదొడ్లు కూడా నిర్మించాల్సి ఉంది. ఇవి కాకుండా నీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలి. ఇవేమీ చేయకుండానే చాలా మంది కాంట్రాక్టర్లు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఆపేయడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయకుండా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లను ఆదేశించ వలసి ఉంది. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎస్సీలు అసహ్యించుకునేలా మాట్లాడుతున్నావ్

మోత్కుపల్లిని నిలదీసిన ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-నారాయణవనం: తెలంగాణ మాజీ టిడిపి నేత మోత్కుపల్లి నరసింహులు ఎస్సీలు అసహ్యించుకునేలా రోజుకో మాట మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మోత్కుపల్లి నర్సింహులు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. గత ఎన్నికల్లో మోత్కుపల్లి నరసింహులు కు పార్టీ టికెట్ ఇవ్వకుండా చంద్రబాబు గెంటేసినప్పుడు ఆయన దొంగ అని, వెన్నుపోటు దారుడు అని ఏడ్చుకుంటూ ప్రజల ముందుకు వచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాంటి బాబు ఇప్పుడెలా మంచివాడు అయ్యాడని మోత్కుపల్లిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇలా ఊసరవెల్లిలా రోజుకో మాట మాట్లాడుతూ ఎస్సీ కులస్తులు అసహ్యించుకునేలా ప్రవర్తించడం తగదన్నారు. మోత్కుపల్లి వెనుకాల ఎవరు ఉండి నడిపిస్తున్నారని బహిర్గతం చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో దళితులను హోం మినిస్టర్ గా, డిప్యూటీ సీఎం లుగా, కీలక మంత్రిత్వ శాఖల్లో పదవులు అందించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజలకు సైతం వివిధ రకాల పథకాలతో పార్టీ, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచేస్తే జైలుకు కాకుండా ఇంకెక్కడ పంపాలని ఆదిమూలం ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి వత్తాసు పలుకుతూ రోడ్డు ఎక్కడం మోత్కుపల్లికి తగునా అని హితవు పలికారు. ఇప్పటికైనా నిజం తెలుసుకొని మోత్కుపల్లి నాటకాలు మానుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆదిమూలం హెచ్చరించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

అంగన్వాడీల సమస్యలను మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఛలో విజయవాడ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రాజెక్టు కార్యదర్శి మునెమ్మ మరియు మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జమునమ్మాను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్‌లు అరెస్టులను ఖండించాయి. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ జీతాలు పెంచాలని, సమస్యల పరిష్కరించి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షలు ఇవ్వాలని అనేక డిమాండ్లతో వీరి సమస్యలపై శాసనసభలో మంత్రివర్గం చర్చించాలని కోరుతూ చలో విజయవాడ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వెళుతున్న సందర్భంగా ఏఐటియుసి అంగన్వాడి నగరి ప్రాజెక్టు కార్యదర్శి. మున్నెమ్మాను మధ్యాహ్నం భోజనం కార్మికుల అరెస్ట్ చేయడం వలన ప్రజా ఉద్యమాలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ శాసనసభ సమావేశాల్లోని అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పోరాటం చేసే హక్కు కూడా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. గతంలో అనేకసార్లు మా డిమాండ్ల పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తునటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి కనీస స్పందన కరువయ్యిందని. తెలంగాణ కన్నా 1000 అదనంగా జీతాలు పెంచుతామని ఎన్నికల సందర్భంగా పాదయాత్రలో హామీ ఇచ్చిన జగనన్న, నేడు గెలిచిన తర్వాత అంగన్వాడి కార్యకర్తల సమస్యలను గాలికి వదిలేసారని, ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన కాలయాపన చేస్తున్నారన్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు . గతంలో నాటి ముఖ్యమంత్రి నేటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అంగన్వాడీ కార్యకర్తల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని అందుకే తగిన గుణపాటాన్ని నేర్పించి, ఇంటికి పంపించడం జరిగిందని ఆ పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తెచ్చుకోరని ఆశిస్తున్నామన్నారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ శాసనసభ సమావేశాల్లోనే అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించి పని భారాన్ని తగ్గించి రాజకీయ ఒత్తిడి నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం స్కీం కార్మికులతో పెట్టుకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు

"నీట్" ప్రహసనంగా మారింది..?

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై జాటోత్ భాస్కర్ ధ్వజం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: వైద్య విద్యా రంగాన్ని పూర్తిగా గందరగోళంలోకి నెట్టేసి కార్పొరేట్ వైద్య విద్యా సంస్థల దోపిడికి ఊడిగం చేసే ఇలాంటి వినాశకర విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని టీటీడీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల జేఏసీ కన్వీనర్ జాటోత్ భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించే వైద్య విద్య ప్రవేశ పరీక్ష అయిన "నీట్" మొత్తం పాలకుల కార్పొరేట్ వత్తాసు విధానాలతో ప్రహసనంగా మారిందని దుయ్యబట్టారు. ఆదివారం దీనిపై భాస్కర్ మీడియాకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మెరిట్‌తో పనేంటి? మనీ ఉంటే చాలంటోంది కేంద్ర ప్రభుత్వం అనే విధంగా ఉందని విమర్శించారు. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (ఎన్ఇఇటి-నీట్) కటాఫ్ మార్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల సున్నాకు తగ్గించేసింది. దీనినే జీరో పర్సంటైల్ కటాఫ్ అంటున్నారు. ఇందుకు సంబంధించి మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసిసి) ఈ నెల 20న ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. జీరో పర్సంట్ కటాఫ్ అంటే నీట్ పిజి పరీక్షలో మైనస్ 40 మార్కులు వచ్చిన అభ్యర్థి కూడా ట్యూషన్ ఫీజు చెల్లించి ప్రయివేటు వైద్య కళాశాలలో విద్యార్థిగా చేరిపోయి..వైద్య వృత్తిలోకి ప్రవేశం పొందవచ్చు. ట్యూషన్ ఫీజుగా కోట్ల రూపాయలు కుమ్మరించేవారికే సీటు దక్కుతుంది. అంటే వైద్య విద్యను గంపగుత్తగా కోటీశ్వరులకు రిజర్వ్ చేయడమే అని పేర్కొన్నారు. సున్నా మార్కులు వచ్చినా సీటు ఇచ్చేస్తే ప్రవేశ పరీక్షలను, ప్రతిభావంతులైన విద్యార్థులను అవమానించడం కాదా? ఇది వైద్య విద్యను పూర్తిగా వ్యాపారమయం చేయడం కాదా? అంటూ వైద్య విద్యార్థులు, వైద్యులతో పాటు వైద్యారోగ్య రంగానికి సంబంధించిన సమస్త భాగస్వామ్య పక్షాలు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలకు కేంద్రం నుంచి బదులు రావడం లేదని భాస్కర్ పేర్కొన్నారు. వినాశకర విషయంలో మోడీ సర్కార్‌ను అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్య విద్య కోర్సుల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్‌కు సీట్లను రిజర్వు చేసి పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు కుమ్మరించిందని జాటోత్ ఆవేదన వ్యక్తంచేశారు.

చంద్రబాబును విడుదల చేసే వరకు ఉద్యమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ నేతలు చేపట్టిన రిలేదీక్షలు ఆదివారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే జగన్ అరెస్టు చేయించారని వారు ఆరోపించారు. చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసు ఎత్తి వేయాలని వారు డిమాండు చేశారు. రాజకీయంగా కక్ష సాధింపు ధోరణులకు పాల్పడుతున్న జగన్ కు వచ్చే ఎన్నికల్లో తగు బుద్ధి చెప్పాలని ప్రజలను వారు కోరారు. ఈ దీక్షల్లో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, చక్రాల ఉష, ఎస్సీపీ దిలీప్, గాలి మురళి నాయుడు, ప్రకాశ్ నాయుడు, గోగినేని భాస్కరనాయుడు, దొరబాబు, లక్ష్మీనారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

అరగుండుతో టీడీపీ నేత నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడంపై ఆ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపినాథ్ అరగుండు గీయించుకుని ఆదివారం నిరసన తెలియచేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఈ నిరసన కార్యక్రమం ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు, ప్రజలకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా హరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అక్రమాలు లేక పోయినా స్కిల్ డెవలప్ మెంటు కేసులో చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. అక్రమ కేసు ఎత్తివేసి చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని గోపినాథ్ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, దశరథ ఆచారి, ప్రతాపరెడ్డి, కంఠా రమేష్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, చుక్కల రమేష్, దారా పండు, వినయ్, రేణుకమ్మ, సుమతి, కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

తూర్పు కనుపూరులో తెలుగుదేశం నాయకుల పూజలు

విశాలాంధ్ర-చిల్లకూరు : తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం సీనియర్ టిడిపి నాయకులు ఎస్వీఆర్ మరియు మండల టిడిపి అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ నుండి విముక్తి లభించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, యదనపర్తి భాస్కర్ రెడ్డి, తిమ్మనగారిపాళెం క్రిష్ణారెడ్డి, బూదనం ఓం నమశ్శివాయ , దశిరెడ్డి , మాజీ యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్, దేశిరెడ్డి వంశీదర్ రెడ్డి, వెలగపూడి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

విశాలాంధ్ర-నారాయణ వనం :మండల కేంద్రంలోని నారాయణ వనం మేజర్ పంచాయితీలో మండల కన్వీనర్ ఏకగ్రం మూడోసారి ఎన్నికైనందుకు దుండి వినాయక ఆలయంలో వైకాపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎంపీపీ దివాకర్ రెడ్డి వైకాపా నాయకులు ఆర్. డి.ఏకాంబరం ఆధ్వర్యంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ సొరకాయలకి వైయస్సార్సీపి కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు సాలువ కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తూ. కార్యకర్తలకు అండగా ఉంటూ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని వైకాపా విజయానికి కుషి చేసినందుకు మూడోవసారి ఎన్నికైన వైకాపా మండల అధ్యక్షులు సొరకాయలను శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి. వైకాపా సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి.వైకాపా కార్యకర్తలు ఆర్ డి ఏగంబరం.జింగిల్ విండో డైరెక్టర్ హేమంద్ర.రెడ్డి సర్పంచ్ శారద గణేష్. సుబ్రహ్మణ్యం రెడ్డి.సాయి రవి. మురుగేశం.రజిని. వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిజెపి అద్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట భారతీయ జనతా యువ మోర్చా అద్వర్యం లో స్థానిక రోటరీ హాలు లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు,ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ మెగా రక్తదాన శిబిరం ను నిర్వహించడం జరిగింది, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరణి కిషన్ రెడ్డి సారథ్యం లో నెల్లూరు రెడ్ క్రాస్ వారి సహకారం తో రక్తదాన శిబిరం ను నిర్వహించారు, ఈ శిబిరం లో పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు తిరుపతి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ ఆరణి విజయ భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు, సుమారు 75 నుండి 100 మంది వరకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట బిజెపి కన్వీనర్ తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి బెజవాడ విజయమ్మ , నరేంద్ర రెడ్డి,బిజెపి నేతలు సుబ్రహ్మణ్యం రెడ్డి ,ఉదయ్ కుమార్ రెడ్డి, గోపి ఆచారి,సాగర్,తన్నీరు శేషగిరి రావు,మల్లికార్జున్ రెడ్డి, కోటయ్య,చిల్లకూరు తేజ రెడ్డి,జనసేన కు చెందిన తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల మున్సిపల్ సమస్యలపై మున్సిపల్ మేయర్, కమిషనర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసే "డయల్ యువర్ కమిషనర్", స్పందన కార్యక్రమాలను సోమవారం (నేడు) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కార్పొరేషన్ పీఆర్వో కల్లుపల్లి సురేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదివారం విజ్ఞప్తి చేశారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, ఫిర్యాధులు ఇచ్చేవారి కోసం ఉదయం 10:30 నుండి "స్పందన" కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చునన్నారు.